ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 5-4-64

సోయచరి తనుడి కొన్ని ఘట్టాలు

గడచిన రోజులు

(గతవారం తరువాయి)

(4)

రాయి వెల్లూరు జైలు

ఒంటరియైన విశ్వనాథం

రాయి వెల్లూరు చేరగానే మమ్మల్నందరినీ వ్యధ పెట్టిన విషయం ఒకటి తటస్థపడ్డది. మా విశ్వనాథం సంగతి చెప్పాలగదా, కొన్ని కన్నపు దొంగ ఆలోచనలు చేసేవాడు, జైలు నుంచి ఎలా తప్పించుకపోవడమా అని వాడి ఆలోచన. వీడి వ్యవహారం తెలిసిన పోలీసులు అడివరకే వాడిమీద ఒక కన్ను వేసివుంచారని తరువాత తెలిసింది. రాయి వెల్లూరులో పెద్దపెద్ద నాయకులకు ఒక ప్రత్యేకమైన విడిది వుంది జైలులో-దానిని "ఓల్డ్ ఫిమేలుయార్డు" (వృద్ధమాతలవిహారం కాదుసుమాండీ!) అనేవారు. కొద్ది నెలల్లోనే వాళ్ళందరినీ వార్ధా దగ్గర "దామో" జైలుకు మార్చారు. వాళ్ళల్లో మా విశ్వనాథాన్ని కూడ చేర్చారు! అంటే మా గ్యాంగులో కంతా వాడి నొక్కడినే విడతీశారు. రాయి వెల్లూరు "క్యారం సైన్" నుంచి వెళ్లేముందు మేమంతా ఒక విడ్కోలు సమావేశంజరిపి వాడికి జేజేలు కొట్టాము ఆనాడు వెళ్ళేప్పుడు వాడికళ్ళల్లో కదిలిన కన్నీళ్ళు నా కింకా కనుపిస్తూనే వున్నాయి. సంసారాలు త్యజించినవాడు లేని దుఃఖాశ్రువులు, దైన్యము మిత్ర వియోగసందర్భంలో కలగడం ఒక ఆశ్చర్యము అదే మానవ ప్రకృతిలోని మాధుర్యము!

అందుచేత మమ్మల్నందరినీ రాయి వెల్లూరు క్యారంసైన్‌లో వుంచారు. అక్కడ "శాశ్వతా" నేను ఒక గది తీసుకున్నాము. అక్కడున్న 18 మాసాలూ నేను. జాలూపహచర్యంలో సేగడిపాను కాని ఇంతకీ వాకు జాలూ ఎవరు? మా విశ్వనాథం ద్వారా పరిచయమే గాని వాకు సాన్నిహిత్యంలేదు. అంతేకాదు. మార్గంలో జాలూ పోలీసు ఏజెంటుగా ప్రచారంలో ఉన్నాడు ఇంతకుముందు. అందుకని అతనంటే మేమంతా ఎప్పుడూ దూరం దూరంగానే వుండేవాళ్ళం. మరి అంతటి ప్రేమాస్పదుడితో ఏర్ణాథము ఎలా సహచర్యంచేశాను? నిజమెప్పుడూ నిలకడమీదగాని తెలియదుకదా! జాలూ నిజంకథ కొద్దిగా తెలుపుతాను.

జాలూకథ

మరి జాలూకథ కొంతవరకు కమ్యూనిస్టులకథలో ముడి పడివుంది అగస్టు 9 జాతీయోద్యమ ఘట్టంలో వాళ్లు పేసిన పిల్లిమొగ్గను గురించి ఇంతకు ముందే అనుకుని వున్నాముగదా. ఉన్నస్థితిని వక్రంగా. తలకిందులుగా చూసే వాళ్ళ మనో జాఢ్యానికి కొంతవరకు వాళ్ళ "రహస్య విధానాలు" కారణ మనిపిస్తుంది నాకు. రహస్య మార్గాల్లో పనిచేసేవాళ్ళ ఆలోచనలే కొంత వేరుగా వుంటాయి. గాంధీజీ సిద్ధాంతాలలో వున్న ఔన్నత్యం ఏమిటంటే, మనస్సును స్వచ్ఛంగా ఆరుబయలులా వుంచుతోవడమే. కార్యక్రమంలో తప్పు లేమైనా చోటుచేసుకుంటే, వాటినిఅప్పటికప్పుడే బయటికి గ్రహించయ్యడానికి వీలవుతుంది ప్రచ్ఛన్న సిద్ధాంతాలలో, మార్గాలలో పనిచేసే విప్లవ రాజకీయాలలో ఈ సహజ మానసిక ప్రవృత్తి కొంత కొరవడుతుంది అనుమానాలు, అన్వేషణ తప్ప ఆలోచనకు ఎక్కువ అవకాశం వుండదు. ఎవరో మనల్ని వెన్నాడుతోండడము మనం తప్పించుకోవాలని తపన పడుతోండడము యిందులో మనకు స్వేచ్ఛవుది!

ఈ స్థితిలో మనం ఎంత జాగ్రత్తగా వనులు చేస్తున్నామనుకున్నా మనకంటె తెలివైన గూఢచారులువెన్నాడుతున్నప్పుడు కొన్ని సంగతులై నాబయట పడకతప్పదు. ఒక్కొసారి నిజంగానే అజాగ్రత్తవల్ల అనేకంవల్లా కూడ జరగవచ్చు. అంతమాత్రాన ఆ పనిలో వున్నవ్యక్తియొక్క శీలాన్నిఆంతర్యాన్ని శంకించడము తప్పు అందులోనూ అది కమ్యూనిస్టులు తమ నీడను చూచి తామే భయపడుతున్న రోజులే మో. ఇట్లా కొంతమందితోటి వారిని "పోలీసు ఏజెంట్లని" నిందలు మోపారు. రహస్య పత్రాల ద్వారా ఈనిందలు జారిలపుతూ వుండేవి. ఒక రహస్య పత్రంలో జాలూ పేరుకూడచేర్చారు. ఇంకేముంది, అప్పటి నుంచి జాలూ అస్పృశ్యుడు! అట్లా జాలూను పేసిన వెల ఎంత దూరంపోయిందో తలుచుకు.లే ఆశ్చర్యం వేస్తుంది.

పటలోన అరెస్టయినవారి జాబితాలో జాలూ కూడ ఉన్నాడని విన్న మా కందరికీ గుండెల్లో రాయి పడింది. ఇతనే మాఅందరినీ పట్టించి వుంటాడని మా అనుమానం పోలీసులాకపీ నుంచి పెనిటెన్షియరీకి చేరుకోగానే మే మంతా విశ్వనాథాన్ని నిలదీశాము-నీకు ఈ జాలూ ఎక్కడ దొరికాడూ అని.

కాని జాలూని అంతకన్నా ఎక్కువగా కమ్యూనిస్టుల వక్రమార్గాలు తెలిసిన మా విశ్వనాథం వెంటనే మా అపోహల్ని ఖండించాడు. జాలూ చాలా సజ్జనుడని, మా కందరికీ చాలా కావలసినవాడని విశ్వనాథం హామీయిచ్చాడు రాయవెల్లూరు జైలు సహచర్యంలో గాని విశ్వనాథం మాటల్లోని యదార్థం నాకు తెలిసిరాలేదు.

ఇంతకూ జాలూ చేసిన నేరమిది. కమ్యూనిస్టుల కరపత్రాలు, తదితర ప్రచార సామగ్రి సేసలు కమ్యూనిస్టుల ద్వారా కాకుండా, ఆ పార్టీ సన్నిహితుల ద్వారా ప్రచారమవుతూ వుండేది మరి కాంగ్రెస్‌లో వుండే జాలూ వంటి తీవ్రవాదులు కూడ ఈ ప్రచార కార్యక్రమము నిర్వహిస్తూవుండేవారు. పోలీసుల నిఘా ఎక్కువైన కొద్దీ, వాళ్లు అనుమానించని పెద్ద పెద్ద ప్రముఖులయిళ్ళల్లో తిరుగుతూ ఈ సమాచారాన్ని అందిస్తూ వుండే వాడు జాలూ. వ్యాపారస్తుల బట్టల దేళ్ళల్లో ఈ కరపత్రాలు కూడ ఒక్కోజేలుగా దిగుమతి అవుతుండేది ఒక్కోసారి వీటిని పోలీసులు పట్టుకున్నప్పుడు ఆవ్యాపారస్తులు కూడ యిందులో యిరుక్కుంటూండే వారు మొత్తంమీద అనేక మంది కాంగ్రెస్ పెద్దలతో ధనికులతో పోలీసు ఆఫీసర్లతో జాలూకు పరిచయముండేది అంచేత రహస్య పత్రాల ప్రచారం అతనికి సమాయాసమైన పనిగా వుండేది మరి ఒకసారి ఎక్కడ ఏ పొరపాటు జరిగిందోగాని కొన్ని ముఖ్యమైన విషయాలు పోలీసులను తెలిసిపోయ్యాయి ఇంకేం అప్పటి నుంచీ అతను కమ్యూనిస్టులో కానికంతా "పోలీసు గూఢచారి"! విశ్వనాథం ఈ కథనుచెప్పి మా సందేహాని వృత్తి శేశాడు.

జాలూ 1930 నుంచి కాంగ్రెసులో పనిచేసేవాడు వామ పక్షీయులతో ఎక్కువ పరిచయము మావిశ్వనాథంతో చాలా చనువు తరువాత సరేజైలు జీవితంలో జాలూకూ నాకూఎక్కువఆత్మీయత ఏర్పడింది కోరికలులేని ఘోటక బ్రహ్మచారి మాజాలూ, నేటికాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామరాజ్ ఆత్మీయుల్లో ఒకడు. ఇది చాలదూ అతని నైజాన్ని హృదయ నైర్మల్యాన్ని వేనోళ్ళచాటడానికి?

రాయి వెల్లూరులో మొదటిరోజు

ఇక రాయివెల్లూరులో జైలు జీవన కథనానిపద్దాము మేమంతా రాగానే ముందు "ఔట్ క్యారంసైము" లో వాళ్ళము. అందుచేత అదొక పెళ్ళివారి యిల్లులాఖాంది. భోజనాలు, టిఫిన్లు కబుర్లు, మీటింగులు- ఏదో తమాషా అన్నట్టుగావుంది నాకు జైలు మొదటిసారి అవడంచేత కొత్తగా వున్నా ముందుచూపే గాని వెనకచూపులేదు ఆ వేళే నా జీవితంలో మొదటిసారిగా పుప్పుడు బియ్యపు అన్నం తిన్నాను. ఇడ్లీలోనూకగాపోస్తా

(మిగతా 4వ పేజీలో)

"సమ వజ్రీలు"

"క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్" అన్న కవివరుడు "మాటి మాటికి మగవారి మనసుల్" అని అనలేక పోవడానిక్కారణం తానూ మగ మహారాజే గనుక! తరచిచూస్తే చిత్త చాంచల్యం ఆనేది స్త్రీ, పురుష జాతులలో ఏ ఒక్కరికీ ప్రత్యేకించినది కాదని తేలిపోతూంది. ఆ గుణం యిరువైపులా సమంగా వుందనే చెప్పాలి కాని పురుష పుంగవుడు తానెటువంటి సుగుణదుర్గుణ సమేత సంపన్నుడైనా తన అర్ధాంగి అచ్చం అప్పటం నెయ్యిలాంటి పతివ్రతాతిలకంగా వుండాలనుకోవడం నిజం. కాని అదేవిధంగా స్త్రీ అనుకునే లాభం శూన్యంగా వుండడం సర్వసహజం. అది లోకంలో అతి సహజంగా రూపొందింది సుశీలా, చంద్రశేఖరాల జీవితం ఇందుకు ప్రతిబింబం అనవచ్చు. చంద్రశేఖరం చేయనిదల్లా ఒక్క మంచి పని మాత్రమే! అయితే జంకుగొంకులనేవి అతడికి అసలు తెలియవనే అనుకోవాలి. చేసిన పనిని ఉన్నదున్నట్లు చెప్పడంలో అతని కతడేసాటి.

"శుభలేఖను చేతిలో వుంచుతూ పెళ్ళికి రాకపోయావా! చూడు," తర్వాత అర్థం నీవే ఊహించుకో అన్నట్లు అర్థోక్తిలో ఆపేశాడు చంద్రశేఖరం. చిరునవ్వొకటి అలా ఉచితంగా పారేశారు శ్రీవారు. వాళ్ళను దూరం నుండి చూస్తున్న నాలో రేగిన భావతరంగాలు ఒకదానికొకటిఅవిరామంగా ఢీకొనసాగాయి "చంద్రశేఖరం పెళ్ళి చేసుకుంటున్నాడు" అనే దే నాకు ఆలోచన కల్పిస్తూంది. ఎవర్ని ఉద్ధరించేందుకో పెళ్ళి అమాయికంగా కలల్లో తేలిపోతూ ఊహా సౌధాలలో ఊయలలూగే ఆకన్నెహృదయంతో వ్యక్తిలోని ఏ విషయం చూసిమురిసి పోగలదు? తరంగే స్వచ్ఛంగా, సరళ సచిత్రంగా అతడి హృదయకవాటాలు తనకై తెరచి వుంటాయని ఎదురుచూసే ఆలేత తమకు కేం తెలుసు. అతడిలో హృదయసున్నేది వుంటే యిలా ఇంతమంది ఆ కవాటాలు గుండా వస్తూపోతూవుండేవారు వారని హృదయ సుమం ఒకే ఒక్క భాస్కరుని ప్రభావానికే వికసిస్తుందనేను. కలుగబోయే ప్రథమ సమాగమానికై చకోరిలా వేచివున్న ఆ కోమలికేం తెలుసు యిది తనకు మాత్రమే ప్రథమ సమాగమమని. అలాంటి శుభ సమయాలు అతడికి అలవాటేనని, తెలిస్తే భరించగలదా! మురళీలోలుని గాన మాధురికి పరవశించే స్త్రీవి గోపభామినీ, తనేగోవిందుని స్వంతం చేసుకుని ధన్యత పొందాలనుకుంటుంది గాని "అందము లందరి చిత్తనై తదువరి అలకించెదగాక" అనుకుంటూ అప్పటికి బయటపడ్డాను. లేకపోయివుంటే పెరుగువచ్చడి నిర్వచనం పై నాలుగుమాటలే అయితే ప్రేమ లేక నిర్వచనం పేజీకి మించేది. సంసార జీవితంలో శ్రుతిమించని చిటపటలూ, చిరు హాస్యాలూ మనసను చేసుకుంటూ అటి దాని రెండుకాళ్ళమా లాగులోని కాళికి తొడిగి అదికెవ్వమనగానే నవ్వుకున్నాను.

"నావిషయం మర్చిపోయావ్ అంటూ చంద్రశేఖరం పెళ్ళి విషయం నిలదీసింది" హా నీ మూ న్ శెళ్ళాడిన. పెళ్ళయి వారం దాటుతుందేమో! ఇంతవరకూ ఆనవ వధువుకు యితడి గత జీవితంలోని కొన్ని విషయాలైనా తెలియలేదా! తెలిస్తేమటుకేం చేస్తుంది? ఎవరికి చెప్పకుంటుంది ?? పోనీ యికపై నన్నా అతడు నిలకడగలిగి నిర్మలంగా వుండగలిగితే చాలదూ! ఆడదానికి మిగిలిన తృప్తి అదేమరి. "మీచంద్రానికి నూతన నానుభవాల్ని గురించి వ్రాయమని వ్రాస్తారుకదూ!" అభ్యర్థనా, ఆర్డరూ మిళితంచేసి చెప్పాను శ్రీవారితో! 'ఎందుకో!' ఓరగాచూశారు. 'చెప్తాగా' "ఏదోప్లానుగీశావట్లేవుంది!" కనుబొమ్మ లెగురవేశారు. "పునాది మీరెయ్యాల్సిందేగా!" పుల్కిపోయిన శ్రీవారు "అబ్బా!" అనుకుంటూ వెళ్ళారు

ఉదయాన్నే న్యూస్ పేపరుతోపాటు వచ్చిన బరువైన వత్తరం తీసుకునిచదవసాగారు శ్రీవారు బంధువులవైతే వెంటనే వంటయింట్లోకి బట్వాడా అయ్యేవి కాదని అడగలేదు, పదిహేను నిమిషాలు గడిచాయి అటుగా వెళ్ళిన నాకు వారిముఖం చిటపటలాడ్తూ కన్పించింది. నుదుటినిండా స్వేదబిందువులు ముత్యాల్లా మెదుస్తున్నాయి కళ్లు చలించిపోతూ పరనపేగాన్ని తెల్పుతున్నాయి అదుర్దాతో అడగాలనిపిస్తున్నా అణచుకున్నాను. అర్ధగంట అనంతరం అతి నెమ్మది స్వరంతో "రమా" అని పిల్చారు. అందుకోసమే యెదురు చూస్తున్న నేను మరుక్షణం అక్కడ నిల్చాను నావైపుచూశారు "పిగ్గులు పూరికే చెప్పాలా! "అష్టవ రేతి భవేత్ కన్యా" అని శారదాచార్యులన్నీ సున్నా మళానాలని పెట్టి ఎదిగిన పిల్లలకు పెళ్ళిళ్ళు చేసినందువల్ల కలిగే ఫలితం చూడు." అనలి ఉపోద్ఘాతం చేసినకి సంబంధించిందో అంతుపట్టక శ్రోతగా నూత్రం వుండిపోయాను. "మాచంద్రం పుత్తరం వ్రాశాడు." అన్నారు చటుక్కున. "సమని?" అన్నాను ఆత్రంగా! "విడమర్చి చెప్పలేనుగాని చదువు నీకే అర్థం అవుతుంది." అంటూ చిన్నపైజు నోటు పుస్తకంలావున్న ఆ కాగితాల దొంతరను నాచేతికిచ్చారు. నేనూహించిందేదో జరిగిపుంటుందేమోనన్న ఉత్సుకత నన్ను ఉరకలు వేయించింది.

"నేనుచిత్తగా ఓడిపోయాను రమా!

(మిగిలా 6వ పేజీలో)

నాయని హేమలతా

హరిబాబు

నుమీ! ప్రేమ లేఖలు వ్రాసుకుని చాలా రోజులయింది కదూ! నీవు పుట్టింటికెళ్ళి రాస్తావుటోయ్ !" అంటూ సరాగం సాగించారు "మరే ప్రేమ లేఖ కూ పెరుగు పచ్చడికీ తేడా తెలిదుగానీ .." "తెలీదూ! ఇన్నట్లే ఇన్నివుల్లి పాయలూ, ఇన్ని పచ్చి మిర్చీ తీసుకుని ఛడా ముడా తరిగి అందులో ఓ గ్లాసుడు గడ్డ పెరుగు కుమ్మరించి పోపు పెట్టే పెరుగు పచ్చడి రెడీ ." "పప్పులో కాలేశారు" చటుక్కున అన్నాను వెంటనే 'అదేంటి పప్పులో పుప్పేస్తారుగాని కాలెందుకేస్తారోయ్ బడుద్ధాయ్!" హుంకారం చేసేశారు శ్రీవారు "అయ్యో! శ్రీవారూ! ఇంతాకటి పచ్చట్లా పుప్పెయ్యడం మర్చిపోయారండి!" "అలా యేడవరాదూ!అయినాకొంపేమునగలేదుగా! యిప్పుడేసేద్దాం!" "ఎక్కడా పొయ్యిలోనా!" "కాదోయ్ ఆ పెరుగు పచ్చట్లా!" "ఆలూ లేదు చూలు లేదు యింకేదోనట. అలావుంది బాబు మీ గోలా! బుద్ధిగడ్డితిని పెరుగు పచ్చడ నంగానే యింత హంగామా యేంటండీ! యిప్పుడెవరు చేశారనీ! పెరుగు వచ్చడికి యింత నిర్వచనం చెప్పారుగదా! మరికి ఆ ప్రేమలేఖ విషయం గూడా తేల్చేయండి" అనుకోకుండా అరచేతిలో గడ్డం అనించి కూర్చున్నాను. "అదీ! అలా అడగాలి, అప్పుడుచెప్పినా అందం చందం!" గొంతుసవరించుకున్నారుగాని నా అదృష్టంకొద్దీ పిల్ల గిన్నె బొర్లించి కాలింగ్ బెల్ నొక్కింది. "సావధాన చిత్తనై తదువరి ఆలకించెదగాక"

ఉస్మానియా విశ్వవిద్యాలయం: డాక్టర్ సదాశివరెడ్డి విశిష్ట సేవ

మహాకవి టాగూరు శతవార్షిక జయంతిన పురస్కరించుకుని ఈ శాఖలో ఆచార్యపదవిని ఎం ఏ. కోర్సు నెలకొల్పారు ఈ శాఖ ఆంధ్రప్రదేశంలోని మిగిలిన రెండు విశ్వవిద్యాలయాల్లోనూ లేదు మద్రాసు ప్రభుత్వం వారిచ్చిన గ్రాంటుతో తమిళ భాషకు ఆచార్య పదవిని స్థాపించారు భారత దేశంలో మొట్టమొదటిసారిగా జర్నలిజంలో బి. ఏ కోర్సు నెలకొల్పారు. ఇంకేకాక లైబ్రరీసైన్సు. (గ్రంథాలయ శిక్షణ) అస్ట్రానమీ. సెలి- కమ్యూనికేషన్సు, మైన్ ఇంజనీరింగ్ మొదలైన కొత్త శాఖలు వీరి హయాంలో నేర్పడ్డాయి. ఖగోళ, భూగోళ ఖనన శాస్త్రాల్లో, తమిళం భాషా శాస్త్రం, జర్నలిజం శాఖల్లో ఆచార్య పదవులు, భౌతిక, రసాయనశాస్త్ర శాఖల్లో అదనపు ఆచార్య పదవులు నెలకొల్పబడ్డాయి.

కొత్తగా ప్రవేశ పెట్టిన కోర్సులలో ఎం ఎస్ సి అస్ట్రానమీ. అగ్రికల్చర్, బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్, హైడ్రాలిక్సు, కంట్రోలు ఇంజనీరింగ్ ఎం ఏ సైకాలజీ, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ లింగ్విస్టిక్స్, తమిళం,

బి. ఎస్ సి హోంసైన్సు సర్సింగ్ డిపోమా లైబ్రరీసైన్సు, ఫిజికల్ ఎడ్యుకేషన్, బిజినెస్ మేనేజిమెంటు

రెండేళ్ళ డిప్లొమాకోర్సులు జర్మన్, ఫ్రెంచి రష్యన్ ఇవికాక శాస్త్రశాఖల్లో వైద్యశాఖలో ఎన్నో కొత్త కోర్సులు

ఒక విద్యావేత్త

ప్రారంభం అయ్యాయి. ఈ అభివృద్ధి పథశాలక ప్రధానోద్దేశం స్థానికసాంఘిక విద్యావసరాలకు తగిన అవకాశాలు సమగ్రంగా కల్పించటమే

పరిశోధనా కార్యక్రమాలు

ఈ ఏడునంవత్సరాల్లోనూ, ఆర్థిక శాస్త్రం, భూగోళశాస్త్రం, రాజకీయ శాస్త్రం, జర్నలిజం, జంతు శాస్త్రం భూగర్భశాస్త్రం శాఖలు ఎన్నో సాంఘిక విద్యా ప్రాధాన్యం కల కార్యక్రమాలు ప్రారంభించి, విజయవంతంగా నిర్వహిస్తున్నాయి. "యునెస్కో"వారు ఈ విశ్వ విద్యాలయంలో అస్ట్రానమీ, రసాయనశాస్త్రం, జియోఫిజిక్సు శాఖలను ఉన్నత విద్యా శాఖలుగా గుర్తించారు. ఆగ్నేయ ఆసియాలో ఎక్కడా లేని ప్రతిబింబకదూరదర్శిని (డ్రిప్లెటింగ్ టెలిస్కోపు) (48 పొడవు) ఖగోళ శాస్త్ర శాఖకు డాక్టర్ సదాశివరెడ్డి గారు భగీరథ ప్రయత్నంతో సంపాదించారు. జాతీయ విద్యా సంస్థలెన్నో ఈ యూనివర్సిటీ దాతృత్వం కారణంగా

శ్రీ డి. ఎస్. రెడ్డి

విశ్వ విద్యాలయ ఆవరణలో వెలిసాయి. ఉదా: ఆంగ్లభాషాశిక్షణకేంద్రం న్యూట్రిషన్ ప్రయోగశాల మొదలైనవి. అమెరికా విద్యా పరిశోధక కేంద్రం ఒకటి మొన్నటే ఆవిష్కరింపబడింది ఇది కూడా వారి ప్రయత్న ఫలితమే.

విదేశాచార్యులు

పరదేశ విద్యా పీఠాల నుంచి ఎందరినో విద్యా వేత్తలను శ్రీ రెడ్డి గారు ఆహ్వానించారు, ఆంగ్లం, మానసిక శాస్త్రం, గణితశాస్త్రం, ఆర్థిక శాస్త్రం రాజకీయ శాస్త్రం, భూగర్భ శాస్త్రం, ఫ్రెంచిభాష. జర్మన్‌భాష,రష్యన్ భాష ఈ శాఖలన్నిటిలోను విదేశీయ విద్యావేత్తలు బోధనా పరిశోధన విషయాల్లో ఆయాశాఖల అధ్యాపకులతో సహకరిస్తున్నారు వీటిలో ముగ్గురు రష్యన్లు, నలుగురు అమెరికన్లు, ఇద్దరు జర్మన్లు, ఇద్దరు ఆంగ్లేయులు, ఒకరు ఫ్రెంచి దేశస్థురాలు.

డాక్టర్ రెడ్డిగారు, ఇంగ్లండు, అమెరికా, కెనడా, పశ్చిమ జర్మనీ, రష్యా దేశాల్లోని విద్యాసంస్థలు దర్శించిన కాలంలో ఆయాచోట్లఉన్న విద్యావేత్తలతో సంప్రతించి వారిని ఉస్మానియాకు ఆహ్వానించారు.

అమెరికా భారత ప్రభుత్వాలతో చేసిన సంప్రతింపుల ఫలితంగా ఏ ఇతర భారత విశ్వవిద్యాలయంలోనూ లేనంత మందిని శాంతి దళ సేవకులను ఉస్మానియాకు రప్పించారు. వీరు ఎన్నోరకాల విద్యాబోధన కార్య క్రమాల్లో సహకరిస్తున్నారు. విన్‌కాన్సిన్ విశ్వ విద్యాలయంనుంచి పదిమంది అమెరికన్ విద్యార్థులువచ్చి లింగ్విస్టిక్స్‌శాఖ పర్య వేక్షణలో తెలుగు భాషను, అధ్యయనిస్తూ గ్రామీణ వ్యవస్థలనుగురించి పరిశోధన చేస్తున్నారు.

జాతీయ ప్రాముఖ్యం గల సమావేశాలు, గోష్ఠులు ఎన్నో ఉస్మానియా విశ్వ విద్యాలయావరణలో జరిగాయి. 1963 ఎండా కాలంలో భాషా శాస్త్రంలో వేసవిపాఠశాలఉస్మానియా ఆవరణలో జరిగింది. దీనికి దేశం నాలుగుమూలల నుంచీ ఎందరో, భాషా లోని భాషాధ్యాపకులు శిక్షణ పొందటానికివచ్చారు. 1961-63 సంవత్సరాల్లో వాణిజ్య శాఖ వారు అఖిలభారత సమావేశాలు ఏర్పాటు చేశారు. పత్రికాస్వాతంత్ర్యాన్నిగురించి 1963లో జర్నలిజంశాఖవారు గోష్ఠి జరిపారు. 1957 లో అఖిల భారత బంగ్లా ధ్యాపక సమావేశం 1960 లో బ్రిటిష్ కౌన్సిల్ వారి ఆంగ్ల సాహిత్య గోష్ఠి, ఇక్కడేజరిగాయి. భూగర్భ శాస్త్రం, జంతుశాస్త్రం శాఖలకు చెందిన అఖిల భారత సమావేశాలు కూడా జరిగాయి.

విద్యార్థి సౌకర్యాలు

విద్యార్థుల సౌకర్యం విషయంలో శ్రీ రెడ్డిగారు చూపిన శ్రద్ధ అభినందనీయం. ఉచిత విద్యా. వైద్యా సౌకర్యాలు ఎన్నో కల్పించారు. ప్రతి శాఖలోను పేద విద్యార్థులకు, తెలివి గల వారికి ఆర్థిక సహాయంఅందించే ఏర్పాట్లు చేశారు. పరిశోధనా శక్తి కలవారికి స్కాలర్ షిప్పుల సంఖ్య హెచ్చించారు

కొత్త భవనాల నిర్మాణం

వీరి హయాంలోనే ఆడ్మినిస్ట్రేషన్ బ్లాకు భవనం, లా కళాశాల, పిట్స్ ఫిజిక్సు ప్రయోగశాలలు, అతిథి వసతి గృహం, విద్యార్థినుల వసతి గృహం విద్యాశాఖాభవనం, ఉపాధ్యాయులకు ఇతర ఉద్యోగులకు వసతి గృహాలు నిర్మించబడ్డాయి. టాగూర్ శతవార్షిక జయంతి స్మారక చిహ్నంగా ఒక విశ్వమైన ప్రేక్షాగారం నిర్మించబడుతున్నది అన్నింటికంటె ప్రధానమైంది ఇన్నూటయిక విశ్వ విద్యాలయం. అతి అల్ప కాలంలోనే స్థాపించబోతున్నారు. శ్రీరెడ్డి డాక్టర్ రెడ్డిగారి నిర్విరామ కృషి వాలావరణకారణం. భిన్న [illegible] తులకు, భిన్న భాషలకు [illegible] హైదరాబాదువంటి నగరం [illegible] ఉస్మానియా విశ్వ విద్యాలయం [illegible] తన ఔదార్యంవల్లా, తులనా [illegible] అతీతమైన నిస్పాక్షిక పరిశీలన వల్లా అన్ని తెగలకు పరిమాణాలు లయ్యారు. తాము నెలకొల్పిన సూక్ష్మ విద్యాశాఖలు, పరిశోధనా కార్యక్రమాలు, ఇతర అభివృద్ధి పథకాలు కాలువరొక్కుకొనేదాక శ్రీ రెడ్డిగారి ఆధ్వర్యం మరి నాల్గు కాలాల పాటు ఉండటం విశ్వ విద్యాలయ శ్రేయస్సు దృష్ట్యా ఎంతో వాంఛనీయం.

నారీజగత్తు

సెలవుల్లో ....

సెలవుల్లో ఆటలూ, అల్లరులూ యెన్ని రకాలుగా చేయవచ్చునా అని పిల్లలాలోచిస్తుంటే, యీ అరవై రోజులూ, యీ పిల్లల హంగామాను రోజుకి యిరవై నాలుగంటల పొద్దున యెట్లాభరించటమా అని పెద్దలకుదిగులు కూడా ప్రారంభమౌతుంది. నిజానికి, సెలవుల్లో యీ లేత హృదయాల ఆటపాటలలోనే, విజ్ఞాన వినోదాలు కల్పిస్తూ, వారి మనస్సులు వక్రమార్గాలలో పోకుండా చేసేటందుకెన్నో అవకాశాలున్నయ్. కాని ఆ అదృష్టం భారతదేశంలో యెంతమంది బాలబాలికలకున్నది.? సెలవులనగానే, యే చీకు చింత లేకుండా, ఉత్సాహంగా, ఉల్లాసంగా యెగిరి గంతులు వేయవలసిన వయస్సులో, యీ పిల్లలకు ఆడుకోవడానికి సరియైన ఆట స్థలాలుకాని, వినోదం ద్వారా విద్య నందించే పథకాలు కాని లేవు. వున్నా సామాన్యుల అందుబాటులోవుండవు. సంవత్సరంలో మిగతా కాలంలో అంటే పాఠశాలలకువెళ్ళి చదువుకునే రోజుల్లో అయితే కనీసం ఉదయం పరిగంటల నుండి, సాయంత్రం నాలుగంటలవరకు క్లాసులలోను, ఆ తరువాత హోంవర్కు అనీ. అదనీ, వారి సమయం గడిచి పోతుంటుంది. ఇటు తల్లిదండ్రులకూ వారి విషయం పట్టించుకోవలసిన అవసరం అంతగావుండదు. ఎటొచ్చీ సెలవుల్లోనే చిక్కు. పని తోచని మనస్సు పరిపరి మార్గాల పోతుందంటారు. పిల్లల మనస్సులో ఆలోచన లుండవని కాదు. ఆ ఆలోచనలు, వుపకి పోయే వారి పుత్సాహ పూరిత శక్తి యుక్తులూ, సక్రమ ఉపన పోయేట్లు చూడవలసిన బాధ్యత పెద్దవారిది. అట్లా కాకుండా వారి దారిన వారిని వదిలేసి పురుకుంటే యీ మనస్సులో చిన్న చిన్న దొంగతనాలు, అసహనం, ధైర్యస్థం లాంటి సంఘవిద్రోహ భావాలల బలపడే అవకాశాలు కల్పించినవార మౌతాము.

సంఘంలో చెడును పూర్తిగా తొలగించలేముకాని, చాలావరకు మానవ ప్రయత్నంతో నిర్మూలించగలం. "హాలిడే హోమ్సుతో" అంటేశలవుల్లో వ్యాయంపులు"వీటిని ఈప్రయత్నంలో వొక సోపానంగా చెప్పుకోవచ్చు. 1954 సంవత్సరంలో అనుకుంటా, శ్రీమతి ఇందిరా గాంధీ. యీ ఉద్యమాన్ని తలపెట్టి పంజాబ్ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా వీటిని ప్రారంభించారు. ఈమె లకుంచిత కార్యదీక్ష వల్లనే 1958 సంవత్సరంలో అఖిలభారత శిక్ష సంక్షేమ సంఘం వారు ఈ పథకాన్ని లేవట్టి, దీన్ని దేశమంతటా విస్తృతంగా నిర్వహించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ వ్యాయంపుల ప్రయోజనమేమిటి? "అనుభవమే అన్నిటికంటె ఉత్తమమైన విద్య"అన్నారు మన పెద్దలు. నన్నెండు, పదహారు యేళ్ళ మధ్య వయస్కులైన బాలబాలికలు-భిన్న తరగతుల నుండి, కులాలనుండి వచ్చినవారు - వొకచోట చేరి యేతారతమ్యమూ,విచక్షణా చూపబడని ప్రాంతంలో కొన్ని రోజులు గడపగలుతారన్నమాట. స్కూళ్ళలోనూఅనేక రకాలవారు చేరి చదువుదునే మాట నిజమే. అయితే ఆహారమూ, నిద్రా, ఆటపాటలూ అన్నీ సమష్టిగా చేసే అవకాశం యిక్కడే లభిస్తున్నది. దీనివలన "అందరమూ ఒకటే" అనే భావం గాఢంగా హృదయాలలో హత్తుకుని, పెరిగి పెద్దవారైనమ్మట కూడా అదే భావం నిలకడగావుంటే, భవిష్యత్తులో అంటే, యీతరం చిన్నపిల్లలు దేశాన్ని నడిపేరోజుల్లో, పరిస్థితులు మెరుగు కావచ్చుననే ఆశాభావంమిణుకుమిణుకు మంటున్నది.

ఈపథకం యెట్లాఅమలులోకిరావాలి? పాఠశాలలు, సమితులు, స్థానిక శిక్ష సంక్షేమ, స్త్రీ సంక్షేమశాఖలూ వీటికి పూనుకుంటే, అటు ప్రభుత్వమూ, ఇటు వెసులుబాటున్నతల్లిదండ్రులూ ఆర్థిక సహాయంచేస్తారు. వీటిని నడిపే ఖర్చు ఆర్థికస్తోమతలేని పిల్లలకు ఉచితమన్న మాట. ఈ వ్యాయంపులు సాధారణంగా వేసవి సెలవుల్లో, శీతాకాలం సెలవుల్లో వొక యిరవై దినాలపాటు, యే పర్వత ప్రాంతాలలోనో, సముద్రతీరాలలోనో, చరిత్రాత్మకమైన ప్రదేశంలో పెట్టవచ్చు.ఆడపిల్లలకీ, మగపిల్లలకీ వేరుచేసి వ్యాయంపులుంటాయి. శిబిరాల పాటు, పిల్లలానందంగాఆడుకోవటమేకాక పదిమందితో కలిసి జీవించటం, ఒదుదుడుకుల కోర్చుకోవటంలాంటి పాటికి అలవాటు పడతారు. సరదాగా వంటచేయటం, పరిసరాలను శుభ్ర పరచడం ద్వారా పని చేయటం న్యూనత కాదు అని యెవ్వరూ చెప్పకుండానే తెలుసుకోగల్గుతారు. ప్రతి వ్యాయంపుకూ సుశిక్షితులైన ఉపాధ్యాయులుంటారు. మార్గదర్శకత్వం వహిస్తూ.

వంజాబులో ఈ పథకం అప్పుడే అమలులోకి వచ్చింది. వీటి నిర్వహణ వలన, పిల్లల మనస్తత్వానికి సంబంధించి కొన్ని చిత్రమైన అంశాలు తెలిసినయ్. ఈ వ్యాయంపుల్లోచేరిన పిల్లలలో కొందరు సిగరెట్లు కాల్చటానికి, వస్తువులు వంగ్రహించటానికి అవిధేయతచూపడానికి అలవాటుపడినవారు. నీళ్ళనుకోవ్వడి.కొట్టి లాభంలేదు. ఆదరణపూర్వకంగా అనునయించి, స్నేహభావంతోమార్చాలేకపోవ. చాలా సందర్భాలలో, యిట్టి సాహసోపాయమే సత్ఫలితాలనిచ్చింది; అస్తుంది కూడా. ఇందువలన, అధికార పూర్వకంగా, బలప్రయోగంతో సాధించలేని మార్పును, సౌజన్యంతో, ప్రేమతో సాధించగలమని

గ్రహస్థితి

మేషంలో గురు, బుధులు వృషభంలో శుక్రుడు, మిథునంలో రాహువు, ధనుస్సులో కేతువు, కుంభంలో శని, మీనంలో రవి, చంద్రుడు, ధనుర్మకర, కుంభ మీనాలలో చంద్రుడు.

ఈవారం గ్రహబలం

5-4-1964 మొదలు 11-4-1964 వరకు

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1)

మీరు స్వబుద్ధితో కార్యములు నిర్వహించడం మంచిది. మీకు అప్పులుగా కనిపించే మనుష్యులవల్ల ఇబ్బందులు వచ్చే అవకాశాలున్నవి. తొందరపడి అనవసరపు బాధ్యతలు పైన పెట్టుకోకండి. త్రిపుట ఎక్కువ ఫలితం తక్కువ గౌరవమనేయి. లైన పెద్దలతో అభిప్రాయ భేదాలు వచ్చును. వారు మీ మంచికి చెప్పినా మీకు రుచించదు. బంధువుల ఆరోగ్యాలు బాగుండవు డబ్బు చేతిలో కన్నా మీరు అనుకొని ఖర్చులు వచ్చి పడుటంవల్ల మిగల్చలేరు. కోర్టు కచ్చేరీ వ్యవహారాలకు దూరంగా ఉండండి. స్థిరాస్తి లాభాదేవిలు చికాకు కల్గించును. ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త పడడం మంచిది కాదు. నిష్కారణాలు జరిగే అవకాశాలున్నవి. ప్రయాణాలు చేయడం మంచిదికాదు. వృత్తి వ్యాపారాలు ఇతరులమీద వదలి అశ్రద్ధ చేయడం వల్ల మోసాలు జరుగవచ్చు. ఉద్యోగం మాములుగా సాగిపోతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1 2)

మీకు నూతన అవకాశాలు కన్పించును. వాటిని కార్యరూపంలో పెట్టడానికి సహాయపడే అప్పులుంటాయి. అయితే వచ్చిగా ఉన్నదల్లా బంగారమనీ మీకు ఏ విషయంలోను ఎదురుండదనీ అనుకోకండి. మీకు అవకాశాలు చేయకపోయినా, మీ అభివృద్ధి చూచి ఓర్వలేని వారుంటారు. పూజలు, దేవతారాధనలయందు ఆసక్తి పెరుగుతుంది. కుటుంబంలో స్వల్ప అభిప్రాయభేదాలు కన్పించును. కాని అవి వెంటనే నష్టపడుతాయి. తొందరపడి ఎవరికీ హామీలు చేయకండి. ఆదాయానికి మించిన ఖర్చు అవుతాయి. పెట్టుబడులకు డబ్బు సర్దుబాటు చేయవలసి ఉంటుంది. స్థిరాస్తి మీద విసుగు చెందుతారు. వారం మధ్యలో శాంట్రాక్టు పనులు ఉత్సాహంగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో అనుకూలత ఉంటుంది. ఉద్యోగం ముఖ్యంగా గడిచిపోతుంది.

మిథునం

(మృగశిర 3,4, ఆరుద్ర, పునర్వసు 1,2,3)

మనోధైర్యం, కార్యదీక్ష అవసరం. కొన్ని అనుమానాల వల్ల చక్కగా జరుగుతున్న పనులు మధ్యలోనిలిపాలిగా అగుతాయి. కుటుంబ వ్యవస్థవల్ల అన్నీ సాధ్యపడుతాయి. మీకు సహాయంగా ఉన్న పెద్దలను గురించి ఎవరికీ ప్రచారంచేయకండి. మీ మాటలు కొందరికు పోగా మీ యందు దురభిప్రాయం కల్గుతుంది. సంఘంలో మీ గౌరవం పెరుగుతుంది. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది. ఇతరులతో పోందగల సమయం, సందర్భాలు జాగ్రత్తగా కాపాడుకోండి. మీ అవసరాలకు కావలసిన ధనసహాయం చేరి కలుగుతుంది. కోర్టు వ్యవహారాలకు అనుకోకుండా డబ్బు ఖర్చు అవుతుంది. మాట విస్తులను గురించి ఆందోళన పడతారు. ఆదివారం నాడు సంతోష వార్త అందుతాయి. వృత్తి వ్యాపారాలలో కార్యభారం పెరుగుతుంది. లాభాలు సంతృప్తిగా ఉంటాయి. నూతన ఉద్యోగ ప్రయత్నాలకు గ్రహబలం కాగుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

మీకు గ్రహబలం అన్ని విధాలా కాగుంది. అష్టమశని వల్ల కొద్ది అనారోగ్యం కనిపించవచ్చు. అది కూడా కొంత అనుమానం ఊహే మాత్రమే మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. చేతి నిండా డబ్బు ఉంటుంది. పిల్లల సుఖగురించి, దేవతా కార్యాలకు డబ్బు సంతోషంతో ఖర్చు చేస్తారు. 6,7 లలో పయాణాలవకాశాలున్నవి. ఉద్యోగ సందర్భంలో అధికారులను కలుసుకుంటారు. స్థిరాస్తి లాభాదేవిలు లాభించును. చిరకాలమిత్రునికలుసుకుంటారు సంఘ రాజకీయాలలో గౌరవ పదవి, పట్టుబడి లభిస్తుంది. స్నేహితులు, బంధువులు మీ సహాయం కొరకు ఆశ్రయిస్తారు. మొగ మాటానికి ఎవరిని కాదనలేరు. శాంట్రాక్టు పనులు శ్రమ కల్గించకుండా పూర్తిఅవుతాయి వృత్తి వ్యాపారాలలో ప్రతిబంధకాలుండవు. దస్తావేజులు, వ్రాత కోతలు పూర్తి అవుతాయి, జాబులు వచ్చును.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

అధిక ఆశలకు పోయి శక్తికి మించిన పనులు పైన పెట్టుకుంటారు. అప్పులు మీకు డండ డండగా ఉండి మీకు శ్రమ కల్గించకుండా సహాయపడతారు. ఆదాయం పెరుగుతుంది. స్పెక్యులేషన్ వంటి అలవాటులో దిగుతారు. సినిమారంగం. సటనకు సంబంధించిన వారికి పదవి కాలాలు కన్పించును. అప్రయత్నంగా మొదలైన ఖర్చులు చేసుకుంటారు. స్థిరాస్తి పెంపుదల ప్రయత్నాలకుడబ్బు ఖర్చుచేస్తారు. కాని ఎక్కువ నష్టాలు రాకుండా జాగ్రత్త పడండి. గర్భకోశ మందు అజీర్ణం వంటి అనారోగ్యం కన్పించవచ్చు. ప్రయాణాలు వాయిదా వేసుకోండి. కోర్టు కచ్చేరి తగాయిదాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. కాలత భంగం రాకుండా కాపాడుకుంటారు. తల్లిగారి ఆరోగ్యం బాగుండదు. వృత్తి వ్యాపారాలలో క్రొత్త మార్గాలు ఆలోచిస్తారు, గురువారం కార్యజయం.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

సంఘంలో మాట చెలామణి అవుతుంది. అందరిని మెప్పించి కార్యసాధన పొందుతారు. గురువులవంటి పెద్దల ఆశీర్వచనం పొందుతారు. వారి సహకార ప్రోత్సాహాలుంటాయి. దైవ కార్యాలలో పాల్గొంటారు. ఆదాయం బాగుంటుంది. మీ చేత డబ్బు అడిడం చూచి ఒకరిద్దరు సహాయం పొందడానికి ఆలోచన చేస్తారు. ఏదో విధంగా అప్పు లివ్వకుండా తప్పించుకోండి. స్థిరాస్తివల్ల పేచీలు వచ్చి సర్దుకుంటాయి. పరీక్షా ఫలితాలు అనుమానం కలించును. లాభదాయక ప్రయాణాలు చేస్తారు. బంధు దర్శనం చేస్తారు. వస్తువాహనాలకు, పెట్టుబడులకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది. అధికారులతో జాగ్రత్తగా ఉండడంమంచిది కోర్టువ్యవహారాలుఅనుకూలించును. శుభ కార్యాలతోచనలు నెరవేరుతవి. వృత్తి వ్యాపారాలలో మీరు ఊహించని సంఘటనలు జరుగుతాయి. ఉద్యోగంలో అశ్రద్ధ వేయకండి. బుధవారం ఒక ముఖ్య కార్యం పూర్తి అవుతుంది.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1, 2, 3)

నూతన ప్రయత్నాలకు అవకాశాలు కలుగుతాయి. పలుకుబడిగల అప్తులు పోత్సాహముంటుంది. మీరుకోరకుండా సహాయంచేసే వ్యక్తులుంటారు. ఆరోగ్యాలు బాగుంటాయి. డబ్బురాబడిని గురించిన కృషి ఫలిస్తుంది. ఇవ్వవలసిన బాకీలు, లాభాదేవిలు పూర్తిచేస్తారు. భ్రాతృవర్గకుటుంబాలలో శుభసంతోష కార్యాలకు మీరు సహాయపడతారు. ఎటువంటి కష్టసాధ్యమైనవనైనా శ్రమ పడకుండా విడగొట్ట కల్గుతారు. గౌరవ మర్యాదలు బాగుంటాయి. ఇతరుల వివాదాలలో మధ్యవర్తిత్వం చేసి ఉభయపార్టీలకు తృప్తి కలుగచేస్తారు. ఇన్స్యూరెన్స్, పనులు కమిషన్ బేరాలు లాభించును. భారప్రారంభంలో కొద్దిగా బద్ధకంగా ఉంటుంది. కుటుంబ విషయాలలో స్వల్ప చికాకులు కల్గును. వృత్తి వ్యాపారాలు సాఫీగా నడిచిపోతాయి. ఉద్యోగంలో పలుకుబడి వృద్ధి అవుతుంది. ప్రయాణాలు సాగవు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మనసులో అనేకఆలోచనలుకల్గుతూ ఉంటాయి. ఏ విషయంలోనూ ఒకనిర్ణయానికి రాలేకపోతారు. అందరిని అనుమానిస్తారు. కావలసిన వారితో తొందరపడి మాటలాడుతారు. విరోధాలు వస్తాయి. భూములు, గృహములు కలుపుళ్ళకు ఇవ్వడం, పుచ్చుకోడాలలో అభిప్రాయభేదాలు వచ్చును. అందువల్ల అగ్రిమెంట్లు వ్రాసుకోవడం వాయిదా పడుతుంది. కోర్టు వ్యవహారాలలో జాగ్రత్తగా ఉండడం మంచిది. రహస్యపు రికార్డులు, సమాచారాలు ఎవరికీ అందనీయకండి. మీ అదృష్టం కొద్దీ బయట వ్యవహారాలు ఎలాగ ఉన్నా ఇంటికి వచ్చేటప్పటికి అన్ని చికాకులు మరచి సంతోషంగా ఉండడానికి భార్య ప్రోత్సాహమిస్తుంది. పిల్లలఆరోగ్యాలుఅంతతృప్తిగాఉండవు. ఆదాయానికి మించిన ఖర్చులవుతాయి. వృత్తి వ్యాపారాలలో సామాన్య అనుకూలత ఉంటుంది. ఉద్యోగంలో మార్పు లుండవు.

ధనుస్సు

(మూల,పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

శ్రమలని అనుకోకుండా ధైర్యంతో పనులు కొనసాగిస్తారు. మధ్య మధ్య వచ్చే ఆటంకాలను లక్ష్యంచేయరు. మీ కార్యదీక్ష, చతురత అందరికీ ఆశ్చర్యం కల్గిస్తుంది. శత్రువులు మీ ఎదుటికి రావడానికి భయపడతారు. తికమకలేక పోవడం వల్లను, తిప్పటవల్లను ఆరోగ్యం కొద్దిగా లోపిస్తుంది. ఆదాయ లోపముండదు. వైద్యుల బిల్లులకు, కుటుంబమునకు ఎక్కువగా డబ్బు ఖర్చు అవుతుంది. వ్యాపార అభివృద్ధిని గురించి, గవర్నమెంటు అధికారులు కలుగచేయు ఇబ్బందులను గురించి జాగ్రత్తలతో సంప్రతింపులు జరుపుతారు. పలుకుబడిగల అప్తులను కలుసుకుంటారు. వ్యాయామక్రీడలయందు ఆసక్తి పెరుగుతుంది. విహారపరిష్కారమవుతుంది. పుణ్య శుభకార్యాలలో పాల్గొంటారు. స్పెక్యులేషన్ వంటి అశలు కల్గుతాయి. ఉద్యోగంలో గౌరవం పొందుతారు. చేతన ఉపకారాలు చేస్తారు. శుభవారం సంతోషవార్తలందుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

మీకు ఏ విషయంలోనూ లోటుండదు. ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సంఘ రాజకీయాలలో విభిన్నతత్వాలు గల మనుష్యులతో వ్యవహరించవలసి ఉంటుంది. ఇతరుల కార్యాలపైన పడతాయి. ప్రయాణాలుచేయవసిఉంటుంది వివాదాలలో జయం పొందడానికి పట్టుదలలు పెంచుకుంటారు. శత్రువులు తలఎత్తకుండా చేస్తారు. గొప్పవారితో పరిచయం కల్గుతుంది. కోరిన సహాయం లభిస్తుంది. యంత్రములు వాహనముల లావాదేవీలు అనుకూలిస్తాయి. నూతన ఉద్యోగ ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల శుభ కార్యాలలో మీ పలుకుబడి విని యోగించి పనులు సుముఖంగా జరిపిస్తారు. డబ్బు ఖర్చు పెరిగినా ఇబ్బంది ఉండదు. వృత్తి వ్యాపారాలు గౌరవంగా సాగిపోతాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం పూర్వాభాద్ర 1,2,3)

ఈ వారంలో దూరదేశంనుంచి వచ్చే జాబులు, వార్తల వల్ల జీవితంలో నూతనోత్సాహం, శుభ సూచనలు కనిపించును. ఆదాయవృద్ధికి చేసే కృషిఅనుకూలిస్తుంది. స్పెక్యులేషన్ వంటి ప్రయత్నాలు చేస్తారు. బంధువులకు ధనరూపక సహాయం చేస్తారు. మీకు లోగడ పరిచయం లేని క్రొత్త వ్యక్తులతో వ్యవహార విషయమైన చర్చలు జరుపుతారు మిత్రుల తగాయిదాలకు మీ సలహాలు సహాయకారిగా ఉంటాయి. స్థిరాస్తి లావాదేవీలు లాభించును. ఉద్యోగంలో శ్రమకు ఓర్చి కష్టమైన పనులు పూర్తి చేస్తారు. అధికారుల మెప్పు పొందుతారు. వృత్తి వ్యాపారాలలో ధైర్యంచేసి ముందడుగు వేస్తారు. వ్యాయామ క్రీడలయందు, సంఘకార్యాలయందు ఆసక్తి పెరుగుతుంది. కుటుంబంలో సుఖముత కనిపించదు.

మీనం

(పూర్వాభాద్ర4,ఉత్తరాభాద్ర, రేవతి)

మీ చేతినిండా పనులుంటాయి. మనసు నిలకడ ఉండదు. తొందర పడడంవల్ల మామూలుగా జరిగే పనులు కూడా మీ చేతులారా పాడుచేస్తారుకి. ఈ సమయంలో ఒక నిర్ణయానికి వచ్చే ముందు అప్తుల సలహాలు తీసుకొని వారిచేతనే మీరు వెనుక ఉండి పనులు జరిపించడం మంచిది. మీకు ఏ లోటూ రాకుండా కార్యజయంతోపాటు సంతోషం కూడా కల్గుతుంది. ఆదాయం క్రమాభివృద్ధిగా ఉంటుంది. వస్తువాహనాలు కొంటారు. అధికారుల ఆదరాభిమానాలుంటాయి. వారి మాటలు ప్రకారం వారికి సహాయం చేస్తూ మీరుకూడా కొంతవరకు లాభాలు పొందుతారు. కుటుంబంలో శుభ సంతోష కార్యాలు జరుగుతాయి. సాహిత్య రంగంలో కృషి ఫలిస్తుంది. వృత్తి వ్యాపారాలు గౌరవప్రదంగా సాగిపోతాయి. ఉద్యోగంలో స్థాన మార్పు ప్రయత్నాలు మీ పురోభివృద్ధికి తోడ్పడతాయి.

మీ ప్రశ్నకు జవాబు

దు.న.సం.మూ (సీతారాంబాగ్) అనుకున్న ఫలితానికి తక్కువ వచ్చును.

ఎ.సు (ఘాసుమండి) యీసంవత్సరం గృహనిర్మాణానికి అనుకూలంగా ఉన్నది.

కో.శ్ర (చుడీబజార్) మీ అన్న లక్షణంగా పడమటిదిక్కు పట్నంలో సంపాదించుకుంటున్నారు.

అ.జా.కృ (పాలెం) విద్యను అశ్రద్ధ చేయకండి. సినిమారంగం మీకు అనుకూలించదు.

దొ.మ.కా.రా (మాధవనగరం) జూన్ నుండి ఆరోగ్యం బాగువడి ఆర్థిక వృద్ధి కల్గుతుంది.

పి.స (పంగపల్లి) వ్యాపారం పెట్టుటకు ఇంకా రెండు సం॥రములు పోవలెను. అంతవరకు పని నేర్చుకొనుట మంచిది. తొందరపడితే నష్టం వచ్చును.

తే.సో.వెం.ల (సూర్యాపేట) యీ నెలనుంచి ఆరోగ్యం మెరుగు పడుతుంది. జులైకు పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది. ప్రేమ కలాపాలు పెద్దల కలహములకు జారితీయును. ఇంకా మూడు సం॥రముల వరకు వివాహము కాదు.

జె.సు సూ.రె (అలిజాకొట్ల) కుటుంబ విభాగాలు జూన్ నెలలో జరుగు సూచనలున్నవి. పరీక్ష ప్యానవుతుంది.

దు.శా.రె. (హైదరాబాద్) మీకు విశేషవిద్యా యోగములేదు. వ్యవసాయం వ్యాపారం లాభిస్తుంది.

గ.శిం.రె. (హైదరాబాద్) చదువు నస్తుంది. ప్రస్తుతం వివాహం జరుగదు.

పా.యా.రె (హైదరాబాద్) వివాహము ఇప్పట్లో జరుగదు. పైసంవత్సరం గృహప్రాప్తి.

జి.క (తెల్లంపల్లి) శ్రమపడితేనే గాని పరీక్ష ప్యానవుట కష్టం. పిట్టెంబరులో జయం తప్పదు.

డి.నా (ఐనెల్లి) జూన్‌లోపలదూరంగా ఉద్యోగ ప్రాప్తి కల్గును.

బి.పా.దే (వరంగల్లు) మీ పైవిద్యకు కుటుంబంలో కొన్ని ఆటంకములు వచ్చును. పట్టుదలతో చివరికి చదువు పూర్తి చేస్తారు.

చా.క (సీతాఫల్‌మండి) యీ సంవత్సరదసరానాటికిపిల్లవానివివాహం చేస్తారు.

సి.హెచ్.హ (జవరల్ బజార్) మెట్రిక్ పరీక్ష ప్యానవుతుంది. యీ సంవ॥ వివాహం బయట సంబంధమవుతుంది.

సి.రా (బాకారం) యీ సం॥రం చెప్పుకోతగిన మార్పులుండవు. 39 వయసులో అదృష్టప్రాపారంభమవుతుంది.

ఎస్.శా.రా. (కుత్బిగుడ) జూలైమాసంలో ప్రమోషన్‌తో పాటు దక్షిణ దిక్కుకు ట్రాన్సఫరు వస్తుంది.

గు.వ.రెడ్డి (అలిజాకోట్ల) మీ మరదలును గురించి డబ్బు ఖర్చుతో పని అవుతుంది. మీకు యీ సం॥రం సంతానప్రాప్తి కలుగు.

దు.చం.రె (దూల్‌దుట్ట) సంతానము నలుగురు సూచించుచున్నది. సాల్గు మానములలో మేహ సంబంధమైన జబ్బు సయమవుతుంది.

గు.మా.రె. (హైదరాబాద్) మొగ సంతానము. ఉద్యోగం తొందరలో దొరుకుతుంది.

మి.సాం.శి.రా (బాకిపెల్కి) కాల్లు మానముల తరువాత ఉద్యోగం లభిస్తుంది.

ఎ. నరింహ్మా (ఘాసుమండి) యీ సం॥రం జులై తరువాత వివాహం జరుగుతుంది.

లప్పన్న (జమ్మికుంట) వివాహము, ప్రమోషన్ యీ సం॥రం ప్రాప్తించును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను నంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు	....	....	....	....	....
ప్రశ్న	....	....	....	....	....
పుట్టిన స్థలము పేరు	....	....	....	....	....
సమయము	....	....	....	....	....
పుట్టిన తేది	....	....	....	....	....
చిలానము	....	....	....	....	....

ప్రవాహాలలో నిర్భయంగా ప్రయాణానికి సౌకర్యాలు

సుమారు 2,500 సంవత్సరాలక్రిందట అలెగ్జాండర్ ది గ్రేట్ భారతదేశంపై దండెత్తినపుడు, అతనిసైన్యం ఝీలంనది ఒడ్డున ఆగిపోవలసి వచ్చింది. ఆనది అవతల ఒడ్డున పురుషోత్తముడు సైన్యాన్ని కేంద్రీకరించాడు. వెడల్పైన ఆఝీలంనది అలెగ్జాండర్ పురోగమనానికి అడ్డుగా నిలుస్తుందనీ, అలెగ్జాండర్ దాన్ని దాటలేడనీ, పురుషోత్తముడు తలంచాడు.

అయితే, అలెగ్జాండర్ ఆలోచనలు వేరువిధంగా నడిచాయి. ఆయన ఒక వ్యూహంపన్నాడు. రాత్రివేళ చీకట్లో తన సైన్యాలను ప్రవాహానికి ఎగువ భాగంలో 17 మైళ్ళు వరకు తీసుకు వెళ్లాడు. అక్కడ నది వంపుతిరిగి, చెట్లు దట్టంగా పెరిగివుంటాయి అందువలన పురుషోత్తమునికాలూకుగస్తీ వాండ్రకు వారుకనిపించరు. అలెగ్జాండర్ సైన్యంలోని ఇంజనీర్లు పొడుగాటి పడవలను తమవెంట తెచ్చారు. ఈపడవలను ఏభాగానికాభాగం విడిగా తీయటానికీ అవసరమైనపుడు వాటినన్నిటినీ తిరిగి అమర్చి పడవలను తయారుచేయటానికి వీలౌతుంది. తోళ్ళనుతెచ్చి మధ్యఎండుగడ్డి పేర్చి కుట్టి, వారుతెప్పలు తయారు చేశారు. ఆతెప్పలపై చెక్కలు అమర్చి వాటిమీద గుర్రాలను నడికి ఆవలి ఒడ్డుకుచేర్చారు. ఈవిధంగా అలెగ్జాండరు సైన్యమంతా నదినిదాటింది. పురుషోత్తముడు ఆశ్చర్యపోయాడు. అలెగ్జాండరు సైన్యం చివరకు పురుషోత్తముని ఓడించింది

ఆనాటినుంచి, అలెగ్జాండరు వన్నిన ఈవ్యూహాన్ని, భారతదేశంలోనూ, విదేశాలలోనూ ధైర్యవంతులైన సేనాధిపతులు చాలామంది అనుసరించారు, చాటుగా రహస్యంగా నడిచి ఎదుటి సైన్యాన్ని ఆశ్చర్యపరచగల్గినట్లయితే కొద్దిసైన్యంగూడా బలమైన పెద్ద సైన్యాన్ని సహితం ఓడించగల్గుతుంది. నడుపను త్వరగా దాటకలిగిన సైన్యానికి మంచి చలనశక్తి పుంటుంది. ఆశక్తి దానికి ఎప్పుడూ ఉపయోగ పడుతూ ఉంటుంది.

చిలీ రాజకీయ రంగం

దక్షిణ అమెరికాలో తీర భాగమైన పశ్చిమప్రాంత భూమి చిలి దేశం. వైశాల్యం సుమారు 286,000 చదరపు మైళ్లు. ముఖ్య పట్టణం సాంటియాగో. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని అవలంబించి ఉన్నది. మరొక ఆరు నెలలలో అక్కడదేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతవి. గెలుపు ఎవరిది అనే మీమాంస ఇప్పటి నుంచీ రేకెత్తి ఉన్నది. ఆ దేశం స్థితిగతులను ఈ వ్యాసం ముచ్చటిస్తున్నది.

చిలీలో ఎన్నికలు రాజోపు నెపెంబరులో జరుగుతవి. అయినా ఇప్పటి నుంచీ ఆయాపార్టీలు ప్రచారం ప్రారంభించి ఉన్నవి. అనాటి కానాడు ప్రచారపు సందడి ఎక్కువగుతున్నది. ఎన్నికయిన అధ్యక్షుడు ఆరు సంవత్సరాలు ఉద్యోగ హోదా అనుభవిస్తాడు కాబట్టి ఎవరికి వారు ఎన్నికల విజయానికి పునాది వేసికొన ప్రయత్నిస్తున్నారు. గెలిచిన వ్యక్తి ఆరు సంవత్సరాలు అధ్యక్ష పదవి అలంకరించడమే కాక మంత్రివర్గాన్ని నియమించే అధికారాన్ని ఇంకా ఇతర ఉన్నతాధికారులను చేపట్టవచ్చు. చట్ట నిర్మాణానికి మంత్రులను అదుపులో ఉంచడానికి చట్ట సభలకు హక్కు ఉన్నప్పటికీ ప్రభుత్వ విధానాలను రూపుదిద్ది వాటిని అమలు జరపడానికి అధ్యక్షునికీ మంత్రులకూ అవకాశాలు మెండుగా ఉంటవి.

చిలీ ప్రస్తుత అధ్యక్షుడు (శ్రీ జార్జ్ అలెస్సాండ్రీ) ఇతని పూర్వీకులు కూడా చిలీలో ఉన్నత అధికార పదవులు చేరాయించినవారే. అలెస్సాండ్రీకి వచ్చే సెప్టెంబరులో ఆరుసంవత్సరాలు అధ్యక్ష పదవి పూర్తి అవుతుంది. ప్రస్తుత రాజకీయ సమస్యలు క్లిష్టమైనవే అయినప్పటికీ, అలెస్సాండ్రీ తన సహజగుణాలైన ప్రశాంతతతోను మంచితనంతోను ఎక్కువ బాధలు లేకుండా గడుపుకు వస్తున్నాడు. అతని మంత్రి వర్గంలో తరచు మార్పులు చేయవలసి వస్తున్నది అతనిపార్టీలో తరచు ఒడుదుడుకులు ఏర్పడుతున్నవి. ముందు ఎన్నికలకు ఎవరిని నిలబెట్టడం అనే సమస్యమీద ఆయన పార్టీ పార్లమెంటు సభ్యులు భేదాభిప్రాయాలు కలిగి ఉన్నారు. కాని అలెస్సాండ్రీకు మాత్రం ఈ ఆరు నెలలూ తాను నిశ్చితగా అధ్యక్షుడుగా ఉండవచ్చునే ధైర్యం ఉన్నది. అంతే కాదు. ముందు ఎన్నికలకు కూడా నిలబడి ఇంకొక ఆరేళ్లు ప్రభుత్వం సాగించవలసినదిగా అతనిపై కోరుకొంటున్న స్నేహితులు చాలా మంది ఉన్నారు. చిలీ రాజ్యాంగం ప్రకారం ఒకసారి అధ్యక్షుడుగా ఉన్నవ్యక్తి తిరిగి మరునటి ఆరేళ్ళకు ఎన్నుకోబడకూడదని ఒక షరతుఉన్నది.

అంతేకాక అలెస్సాండ్రీ అనుయాయులు బాగా బలగాన్ని సవరణ చెయ్యాలని పట్టుబడుతున్నారు. అలెస్సాండ్రీమట్టుకు తాను ఈ ఉద్యమంలో చేరడానికి నిరాకరించారు. కాని ఆయన అనుచరులుమాత్రం వారి ప్రయత్నాలను మానుకోలేదు. (శ్రీ జార్జ్ అలెస్సాండ్రీని గురించిన విచిత్రాశంకు ఏమిటంటే ఆయనను వ్యతిరేకవర్గాల వాళ్లైన క్రిస్టియన్ డెమోక్రాట్‌లు, సోషలిస్టులు కమ్యూనిస్టులు కూడ ఎప్పుడూ నిందించరు. అలెస్సాండ్రీ లాంటి న్యాయబుద్ధి కలవారనీ, నమ్మదగినవారనీ ఒకప్రతీతి గణించారు. ప్రభుత్వ నిర్వహణలో సమర్థతకూ, మంచితనానికీ అవసరమని అయనకు తోచిన విషయాలను ఆయన చాల నిశితంగాఅవలంబిస్తారు. దుబారా ఖర్చులను చేయనీయరు. ఖరీదులను పెరుగనీయరు. గృహ నిర్మాణ కార్యక్రమమూ, రోడ్లు వేయించడమూ, చాలా దీటుతో చేయిస్తారు. మిగిలిన విషయాలలో అలెస్సాండ్రీ ఎటు కావలిస్తే అటు వంగడానికి సిద్ధపడుతారు. అంతర్జాతీయ విధానాలలోను, దేశీయ విధానాలలోను కూడ సమయానుకూలంగా నడచుకొంటారు. తమ వ్యక్తిరేక పార్టీలవారు ఏ విషయంలోనైనా ప్రతిఘటిస్తే రక్షణ నిబ్బందిని "వాళ్ళ ఇష్టం వచ్చినట్లు ప్రతిఘటించ నివ్వండి, అల్లరులు రాకుండా మాత్రంచూడండి" అని హెచ్చరిస్తారు.

అయితే చిలీని బాధిస్తున్న సమస్యలు ఇటువంటి బాహ్యాన్యాయలవనగూ మంచితనంవలనగూ తీరిపోయేవికావు. అక్కడి జీతాలు తక్కువ. ప్రజలలో చివాలా తీయడం ఎక్కువ అవుతున్నది. అక్కడి నాణెంపేరు పేసా, రిత్రర్ అయిన ప్రతి పనివానికీ చట్టంప్రకారం 180 డాలర్ల విలువగల సొమ్ముమాత్రమేఇవ్వగలుగుతున్నారు. దిగుమతులను తగ్గించడం మూలాన ధరలు కొంతవరకుఅదుపులో ఉంచబడ్డవి కాని, ప్రజలలో కొలుగోలు శక్తి చాలా దిగజారి ఉన్నది. ఆస్తిపాస్తులు ఉన్నవారూ, పన్నుకు లోబడేవారూ మాత్రమే చిలీలో సేమంగా ఉన్నారు. పరిశ్రమలలో ఏ మాత్రం అభివృద్ధి కనుపడటంలేదు. వ్యవసాయ రంగంలో కూడ తగిన సంస్కరణలు జరుగలేదు. ఈ పరిస్థితులలో చిలీ దేశం లిబరల్, కన్సర్వేటివ్, పార్టీల పలుకుబడి తీసుకున్నది. మధ్య తరగతులకు ప్రాతినిధ్యం ఇచ్చే రెడికల్ పార్టీ బాగా నిర్వీర్యం అవుతున్నది, కాపు పక్షానికి చెందిన క్రిస్టియన్ డెమోక్రాట్, సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల బలగం పటుత్వంగా ఉంటున్నది.

సలుగురు అభ్యర్థులు

1958 ఎన్నికలలో కన్సర్వేట్‌లు కలిసి 386,000కోట్లు తెచ్చుకొన్నారు రాడికల్ పార్టీకి 189,000 వోట్లూ, క్రిస్టియన్ డెమోక్రాట్‌లకు 254 000 వోట్లూ, సోషలిస్టు, కమ్యూనిస్టులకు 354 000 వోట్లూ వచ్చినవి. అసలు అప్పుడే ఈ వామ పక్షపు పార్టీ గెలిచి ఉండేది. ఆఖరు క్షణాన వారి అనుచరులైన జాలోమోరానో అనునతడు వాళ్ళనుంచి విగిపోయి, తన పలుకుబడిలోఉన్న 41,000 వోట్లు లిబరల్ పార్టీకి బహూకరించక పోయి ఉంటే, 1968 లో మునిసిపల్ ఎన్నికలు జరిగినవి. అప్పుడు స్త్రీలకుకూడ వోటింగు హక్కువచ్చి రాజకీయ రంగంలోనికి దిగారు. ఇందుమూలంగా దక్షిణ పక్ష పార్టీలు 900 000 వోట్లు తెచ్చుకోగలిగారు, సోషలిస్ట్- కమ్యూనిస్టు పార్టీలు 570,000 వోట్లు తెచ్చుకొన్నవి, క్రిస్టియన్ డెమోక్రాట్‌లు విడిగా నిల్చుని యెన్నికలకు పోటీచేసి 450.000 వోట్లు తెచ్చుకొన్నారు.

ఇప్పుడు ఆరు మాసాలకు రానున్న యెన్నికలకు నలుగురు అభ్యర్థులు పైకి వచ్చి ఉన్నారు. రాడికల్ పార్టీకిచెందిన జూలియోడూరన్ ఒకరు. రెండవవారు జార్జ్‌ప్రాట్ అనే స్వతంత్ర అభ్యర్థి, క్రిస్టియన్ డెమోక్రాట్ పార్టీకి చెందిన సాల్వాడార్ అల్లెండీ. సాంటియాగో నగరంలో ఈ నలుగురు అభ్యర్థులూ తమ తమ ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. అయితే, నగరంలోని వోట్లు ప్రధానమే అయినప్పటికీ, మిగతా రాష్ట్రాలలోనూ, మూలమూలవున్న గనుల ప్రాంతాలలోనూ నేద్య ప్రాంతాలలోనూ, ఉన్న ప్రజల వోట్లుకూడ జయాపజయాలు నిర్ణయించడానికి ప్రధానం అవుతవి.

ఎవరు గెలుస్తారు

ఎవరు గెలుస్తారనేది ఇప్పుడు చెప్పడానికి వీలయే విషయంకాదు. అయితే చిలీలో పారిశ్రామిక వ్యాపసాయిక రంగాలలోచాలా సంస్కరణలు రావలసిఉన్నవి వీటికి ఎవరు పూనుకుంటారు అనేది ప్రశ్న. ఈ విషయంలో ప్రజలను రంజింప చేసేవారికి విజయం నిశ్చయం. (ఫోరం సర్వీస్)

"సమయజ్ఞులు"

(శివ పేజీ తరువాయి)

ఓడిపోయాను! మగమహారాజును నాకే మిటని విర్రవీగే నాకీనాడు కనిపించని భగవానుడు కఠిన సత్యాన్ని తెలియజేశాడు. ఒమర్ ఖయ్యాం, మీర్జా గాలిబ్‌ల గీతాల్ని కంఠస్థం చేసుకుని తదనుగుణంగా అడుగులు వేయాలనుకుని కొంతవరకునేనిన నేను వాళ్ళు చెప్పిన సత్యాలలో అసలు విషయం తెలిసికోలేక ఘోర పరాజయం పొందాను. నేనున్న యీస్థితిలో మరో మానవుడేవుంటే యెంత కిరాతకత్వానికి పూనుకున్నా పూనుకోవచ్చు. కాని నేను అందుకు అర్హుణ్ణికాను. కారణం నా నడత ఎటువంటిదో ఒకప్పుడు తెలియక పోయినా, యిప్పుడు నాఅర్థాంగిగాఅధికారాల్ని కలిగిన సుశీల ప్రేలెత్తిచూపుతూంటే కూడా తెలుసుకోలేనంతటి అధముణ్ణికాదు. ఒకరి తప్పులెన్నేటప్పుడు నీలో తప్పుండ కూడదనే సత్యాన్ని తేటతెల్లంగా సుశీల తెలియజెప్పింది. నే వెటువంటి చంద్రశేఖరుడనో ఆమె అటువంటి సు....శీ....ల....అర్థంచేసుకో గలవుగా!

"భగవంతుని నిర్ణయానుసారం మేము దంపతులమయ్యాము అందాల కుప్ప సుశీల సుగుణాలరాశి అనుకున్నాను. కాని దైవనిర్ణయం "మేము యిద్దరం సమయజ్ఞులం" అని చెప్పుకోవడానికి సిగ్గుగావుంది రఘూ." చటుక్కున ఆగిపోయింది నాచూపు అక్